Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 252 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :252 | మంగళవారం 9 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## గర్వంగా చెప్పండి.. ఇది స్వదేశీ

- జీఎస్టీ 2.0.. స్వదేశీ అని గర్వంగా చెప్పండి: ప్రధాని మోదీ
- జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో 20 నుంచి 30 సమావేశాలు నిర్వహించాలి
- స్థానిక వ్యాపారులు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలు వివరించాలి.

## రూ.553 కోట్లతో విశాఖకు

# నూతన ప్రాజెక్ట్



- సీఎం సమక్షంలో జీవీఎంసీ–ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం
- దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ రికార్డ్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్‌సీ–జీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్య మంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారత దేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొ రేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్%–%2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమత్ 2.0 నుంచి - మిగతా3లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు రెడీ

- అభ్యర్థుల బలాలు ఎలా ఉన్నాయంటే!
- ఉప రాష్ట్రపతి స్థానం భర్తీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి.
- ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ
- పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉపరాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ



## అక్రమ నిర్బంధం: ఆ ఖైదీకి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వండి

- బాధితులు.. పీడితులు.. ఎవరైనా సరే వారికి సమయాన్ని బట్టి న్యాయం అందాల్సిందే..
- తన శిక్షా కలం పూర్తయినా విడుదల కాకుండా నాలుగేళ్ల ఏడు నెలలు అదనంగా జైల్లో మగ్గిపోయిన ఒక ఖైదీకి సుప్రీంకోర్టు న్యాయం
- ఒక కేసు విషయంలో జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక ముద్దాయికి న్యాయం సరిగా అందనందుకు ఏకంగా రూ. 25 లక్షల పరిహారం చెల్లించేలా ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ఆదేశం



## సోషల్ మీడియా బ్యాన్‌పై నేపాల్‌లో ఆందోళనలు

- ఎనిమిది మంది మృతి.. 100 మందికిపైగా గాయాలు
- సోషల్ మీడియాపై విధించిన నిషేధం హింసకు దారి తీసింది.
- ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి నిరసన

## రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడండి

- అధికారులకు చంద్రబాబు ఆదేశం
- యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి
- కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు.




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు - మిగతా3లో

## గతంలో ఇలాంటి పరిస్థితి

# కనిపించిందా?



- ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్
- రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా రైతాంగాన్ని పట్టి పీడిస్తోంది
- బస్తా యూరియా కోసం గంటల తరబడి రైతులు ప్రైవేటు దుకాణాలు, ఆర్బీకేలు, పీఏసీఎస్‌ల ముందు వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోంది
- మరోవైపు కూటమి నేతల కనుసన్నల్లోనే యరియా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్‌కు చేరుతోంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం (9వ తేదీన) రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని చేపడుతోంది. ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రం లోని అన్ని ఆర్డీఓ కార్యాలయాల ముందు వైఎస్సార్‌సీపీ శ్రేణులు, రైతుసంఘాలు శాంతియుత ఆందోళనలు నిర్వహించనున్నాయి. అనంతరం అధికారులకు వినతిపత్రాలను సమర్పిస్తాయి. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా రైతాంగాన్ని పట్టి పీడిస్తోంది. బస్తా యూరియా కోసం గంటల తరబడి రైతులు ప్రైవేటు దుకాణాలు, ఆర్బీకేలు, పీఏసీఎస్‌ల ముందు వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోంది. మరోవైపు కూటమి నేతల - మిగతా3లో




## మోదీని చూసి నేర్చుకోండి

- నెతన్యాహుకు ఇజ్రాయెల్ నిపుణుల సూచన
- టారిఫ్‌లు, పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో అమెరికా విధానాలకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలమైన వైఖరిని అనుసరించారు
- 'దేశ గౌరవం' అనేది ఓ లగ్జరీ కాదు.. ఉన్నతమైన వ్యూహాత్మక ఆస్తిగా అర్థమవుతోంది
- "ఆర్థిక, సైనిక ఉద్రిక్తతల్లో ప్రధాని మోదీ తీవ్రమైన ప్రతి స్పందన కేవలం వాటికే పరిమితం కాదు
- అది వ్యక్తిగత, దేశ గౌరవానికి సంబంధించింది.

## ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీ

### టీటీడీ ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్

### జీఏడీ కార్యదర్శిగా శ్యామలరావు




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తితిదే ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను ప్రస్తుతం ఈవోగా ఉన్న శ్యామలరావును జీఏడీ ముఖ్యకార్యదర్శిగా నియమించింది. అంతేకాకుండా.. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కష్ణబాబు, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, పరిశ్రమలు, కార్మికశాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు, రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు.

# జగనన్న కాలనీలో లక్ష్మమ్మ ఇంటికి కరెంటు కనెక్షన్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో నివసిస్తున్న లక్ష్మమ్మ గత రెండు సంవత్స రాలుగా ఇంటికి కరెంటు కనెక్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కరెంటు కనెక్షన్ కొరకు చెల్లించవలసిన రుసుమును చెల్లించలేక ఆమె చీకటిలో జీవించాల్సి వచ్చింది. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు గమనించి, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన, రెస్కో అధికారులతో మాట్లాడి, లక్ష్మమ్మ తరపున కనెక్షన్ రుసుము చెల్లించారు. అనంతరం కొత్త విద్యుత్ మీటరును ఏర్పాటు చేసి, 9వ వార్డు బూత్ ఇన్చార్జి గని, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి లక్ష్మమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ఇబ్బందులను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించడం మనందరి బాధ్యత. లక్ష్మమ్మ ఇంటికి విద్యుత్ కనెక్షన్ కల్పించడం పట్ల సంతృప్తిగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు. లక్ష్మమ్మ సహాయం చేసిన 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్‌కు, స్థానిక నాయకులకు, విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు సబ్సిడీ యూరియా పంపిణి కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రైతులకు సబ్సిడీ యూరియా పంపిణి కార్యక్రమం కుప్పం మండలం నడుమూరు పంచాయతీ సచివాలయం లో రైతులకు పంపిణి చేసిన సర్పంచ్ జె.కె సంతోష్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, రెస్కో డైరెక్టర్ జేఎంసి. మురళి, చెక్కునత్తం మణి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, పళని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులందరూ యూరియా వాడడాన్ని తగ్గించాలి

## రైతుల సంక్షేమం కోసం అన్నివిధాల కృషి చేస్తాం

## ఏఎంసి చైర్మన్ జీ.ఏం రాజు..



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** కుప్పంమార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఏఎంసి చైర్మన్ జీ.ఏం రాజు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రైతులకు అందే పథకాలన్నీ అందజేసేందుకు చర్యలు తీసుకుంటాం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో వైసీపీకి 11సీట్లు ఇచ్చినా బుద్ధిరాలేదు. రైతులకు కావలసిన యూరియాను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది అన్నారు. రైతులందరూ యూరియా వాడడాన్ని తగ్గించాలి, రైతుల సంక్షేమం కోసం అన్ని విధాల కృషిచేస్తాం, రూ. 28 లక్షలతో సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌ను కుప్పంకు సీఎం చంద్రబాబు కేటాయించారు. అని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులందరూ ఆనందంగా ఉన్నారు. మార్కెట్ యార్డులోనే రైతులకు నాణ్య మైన మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. క్లాస్టర్లవారిగా ఏర్పాటు చేసి, రైతుల సమస్యలను తెలుసుకొని,వారి సమస్యలనుపరిష్కరిం చరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ సబ్జెక్టులలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి చిదం బరం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కలిగి ఉండాలి. అదేవిధంగా సంబంధిత సబ్జెక్టులో యూజీసీ నెట్, ఏపీ సెట్ లేదా పీహెచ్‌డి కలిగిఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ 12వ తేదీ లోపు కళాశాల ఆఫీస్ నందు అందచేయవలెను. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్‌ను నేరుగా కళాశాల నందు కలిసి తెలుసుకోవచ్చునని సూచించారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ రావడం పట్ల

# అగస్తీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:**




రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ రావడం, పట్ల మండల వైకాపా ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా పేరు గడిచిన అగస్తీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసుల నుంచి కడిగిన ముత్యముల ఎంపీ వెంకట మిథున్ రెడ్డి బయటకు వస్తారని ఈ సందర్భంగా వారు ఆశ భవాని వ్యక్తం చేశారు. అనంతరం ఆలయం ముందు కొబ్బరికాయలు కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, ఉపాధ్యక్షుడు చౌడేపల్లి జడ్పిటిసి దామోదర్ రాజు చౌడేపల్లి మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాజీ ఎంపీపీలు కూరపర్తి అంజిబాబు రుక్మిణమ్మ మండల ఉపాధ్యక్షుడు నరసింహులు, యాదవ్, కృష్ణారెడ్డి, రమణారెడ్డి ,శంషీర్ ,చిన్న షఫీ, జంగాలపల్లి, రమణ, శ్రీరాములు, శేషు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08 :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 343 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లాకలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ జి. విద్యాదరి ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరి ష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు.

మొత్తం:343 అర్జీలు ఇందులో శాఖలవారీగా అర్జీలవివరాలు : రెవిన్యూ, సర్వే శాఖకు సంబంధించి 241, పోలీస్ శాఖ 19, పంచాయతీరాజ్5, వ్యవసాయశాఖ 3,రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ 2,విద్యాశాఖ 3,ఐసిడిఎస్ 4,డ్వామా 5, పౌర సరఫరాలశాఖ 4, డి ఆర్ డి ఏ 24,ఆర్ అండ్ బి 1,విద్యుత్ శాఖ 3, సర్వ శిక్ష అభియాన్ 6,కార్మికశాఖ 1, పశుసంవర్ధక శాఖ 1, హార్టికల్చర్ 1,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 3, గ్రామీణ నీటి సరఫరా శాఖ 3, చేనేత మరియు వస్త్రాలు 1, సైనిక్ వెల్ఫేర్ 1, నేషనల్ హైవే 1, డిసిహెచ్‌ఎస్ 8, ఉపాధి శాఖ 3, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాశ్యతతోనే అన్ని రంగాలలో

# రాష్ట్రం ప్రగతి సాధ్యం : వయోజన విద్య డిడి





**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** సంపూర్ణ అక్షరాస్యతతోనే రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతిని సాధిస్తుందని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు మహమ్మద్ ఆజాద్ అన్నారు. సోమవారం 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కన్నన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వయోజన విద్య డిడి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అక్షరాస్యులు కావాల్సిన ఆవశ్యకత ఉందని, నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని 76, 410 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కార్యక్రమం ప్రారంభమైంద న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, మెప్మా మరియు డ్వామా శాఖల సమన్వయంతో అక్షరాస్యత కార్యక్రమాలు ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. నిరక్షరాస్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా మారాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా వారి కుటుంబంలో నిరక్షరాసులుగా ఉన్నవారికి చదువు చెప్పాలన్నారు. ప్రతి అక్షరాస్యత కేంద్రంలో ఒక వాలంటీర్‌కు పది మంది నిరక్షరాస్యులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ వాలంటీర్ల సహకారంతో నిరక్షరాస్యులు అక్షరాస్యులు కావాలన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్స వం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వయోజన విద్య ఆవశ్యకత అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖకు విశేష సేవలు అందిస్తున్న విశ్రాంత వయోజన విద్యాశాఖ ఉద్యోగి త్యాగరాజులు నాయుడుని ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. అంత ర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వయోజన విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** కుప్పం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహాయ సహకారాలతో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, కేపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పర్యావేక్షణలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా సోమవారం నాడు పట్టణంలోని ప్రధాన రహదారి అయినా నేతాజీ రోడ్డు విస్తరణకు భవనాలను పడ కొట్టడానికి స్వయానా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ రోడ్డు విస్తరణ పనులకు పూనుకుని ముందుగా ప్రభుత్వ భవనాలకు సంబంధించిన ప్రహరీని జెసిపి సాయంతో పడగొట్టిన కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రాజ్ కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, సతేంద్ర శేఖర్, కొత్తపేట ఇంచార్జ్ (అప్పు) ముఖేష్, జిందాము, జాకీర్ అహ్మద్, గిరిధర్ బాబు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు

## పెండింగ్లో ఉన్న సుమారు 18 నుండి 25 నెలల జీతాలు విడుదల చేయాలి.




**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 08:** పెండింగ్ జీతాలు ఇవ్వకపోతే, ఆ కుటుంబాలు ఏ విధంగా బతకాలి, ప్రభుత్వ అధికారులు అంబాసిడర్ కార్మికులకు న్యాయం చేయాలని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. కోదండయ్య, డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు కార్యాలయం ముందు జిల్లా వ్యాప్తంగా, పనిచేయు గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు, సుమారు 18 నుండి 25 నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ, యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రన్ అధ్యక్షన, కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీ యూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి శివారెడ్డి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్రలు,పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన, గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యలు పరి ష్కారం కాలేదని వాపోయారు. ప్రతినెల ఇచ్చే6000 వేతనాలు కూడా పూర్తిసాయిలో ప్రభుత్వ చెల్లించకపోవడం బాధాకరంగా ఉందని వెల్లడించారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కార్మికుల కుటుంబాలు ఏం తిని బతకాలి వాళ్ళ పిల్లలు, ఏ విధంగా చదువుకోవాలని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా డిపిఓని పిలిచి, కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు పైన పూర్తిస్థాయిలో విచారించి, వారికి త్వరలో వేతనాలు మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న వేతనాలను సంబంధించి, ప్రభుత్వ నిధులు విడుదల చేసిందని, జీతాలు పెట్టిస్తామని పెండింగ్ జీతాలను 15 ఫైనాన్స్ నిధులు వచ్చాక, లేక జనరల్ ఫండ్ నిధులు వచ్చిన వెంటనే మొదట కార్మికుల వేతనాలు చెల్లించి, తరువాత ఇతర పంచాయతీ పనులకు వాడుకుంటామని, కావున కచ్చితంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# గతంలో ఇలాంటి పరిస్థితి కనిపించిందా?

-మొదటిపేజీ తరువాయి

కనుసన్నల్లోనే యరియా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్‌కు చేరుతోంది. నల్లబజార్‌లో రూ.200 అధికంగా చెల్లిస్తే తప్ప యూరియా లభించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని పురుగుమందులు కొనుగోలు చేస్తేనే ఎరువులు విక్రయిస్తామంటూ వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కృత్రిమంగా సృష్టించిన యూరియా కొరతను అడ్డం పెట్టుకుని కూటమి పార్టీలకు చెందిన పెద్దలే యూరియాను నల్లబజార్‌కు తరలిస్తూ, కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్క యూరియా ద్వారానే దాదాపు రూ.200 కోట్ల మేరకు అక్రమంగా రైతుల నుంచి కాజేసేందుకు కుట్ర జరుగుతోందని ఇప్పటికే వైఎస్సార్‌సీపీ తీవ్ర స్థాయిలో ఆరోపించింది. దీనికి రుజువుగా పలుచోట్ల యూరియా అక్రమంగా తరలిస్తుండటం, రైతులే దానిని పట్టుకుని పోలీసులకు అప్పగించినా కనీసం కారకులైన వారిపై ఎటువంటి చర్యలు లేవు. కృష్ణాజిల్లాలో పట్టుబడిన యూరియాను రాత్రికి రాత్రే పోలీస్ స్టేషన్‌లోనే మార్చేసిన ఘటనలు ఈ ప్రభుత్వ నిర్వాకాన్ని ఎత్తి చూపుతున్నాయి. ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్‌లపై దిగి వచ్చేలా అన్నదాత పోరును రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి. టమాట, ఉల్లి, చీనీ, బొప్పాయితో పాటు రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలి. గత వైఎస్సార్సీపీ హయాంలో మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి మార్కెట్‌లో పోటీ పెంచాలి. ప్రైవేటు వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ఒప్పించి రైతులకు అండగా నిలబడాలి. తదితర రైతాంగ డిమాండ్‌లపై బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతు పోరును ముందకు తీసుకువెళుతున్నారు. ఇప్పటికే దీనిపై రైతుల్లో విస్తృతమైన అవగాహన కల్పించేందుకు ఈనెల 6న తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే 7వ తేదీన అన్ని నియోజకర్గ కేంద్రాల్లోనూ, 8న అన్ని మండల కేంద్రాల్లోనూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. యూరియా సమస్యతో రైతులు సతమతం అవుతుంటే సీఎం చంద్రబాబు స్పందించిన తీరు అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి ఈ సమస్యపై స్పందించిన తీరు, బెదిరిస్తూ మాట్లాడటం, సమస్యే లేదని చెప్పడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతగా క్యూలైన్లు ఉన్నా కూడా రైతుల్ని బెదిరించేలా మాట్లాడటంపై రైతులు మండిపడుతున్నారు. అసలు రాష్ట్రంలో సమస్యే లేదని దబాయించి మాట్లాడుతున్న వైనంపై సమస్య లేదని, వైఎస్సార్ సీపీ సమస్య క్రియేట్ చేస్తోందన్నట్లు రైతు సమస్యలను కూడా రాజకీయం చేస్తున్న కూటమి సర్కార్‌పై రైతుల్లో తీవ్ర అసహనం కనిపిస్తోంది.



మరోవైపు ఈ సీజన్‌లో కేవలం అరవై శాతం మాత్రమే పంటలు సాగవుతుంటే, ఇంతగా యూరియా కొరత ఎలా ఏర్పడిందనే దానిపై ప్రభుత్వంలోనే సరైన సమాధానం లేదు. సీజన్‌కు సంబంధించి ముందుగా పంటల సాగు, ఎరువుల అవసరంపై ఎందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోలేకపోయారు, ముందస్తుగా సమీక్షా సమావేశాలను నిర్వహించలేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.

**ప్రభుత్వంలో కలవరం!**

అన్నదాత పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ వైఎస్సార్‌సీపీ ఆందోళనలకు సిద్ధం కావడంతో కూటమి సర్కార్‌లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే రైతుల విషయంలో ఇదొక విఫల ప్రభుత్వం, పాలన చేతగాని ప్రభుత్వంగా ప్రజల నుంచి ఈసడింపులు ఎదుర్కొంటోంది. కూటమి పాలనకు ముందు.. గత అయిదేళ్ళ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో రైతులు పోల్చి చూస్తున్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయడం, పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీనీ సకాలంలో అందించడం, సీజన్ ప్రారంభంలోనే అవసరమైన మేరకు ఆర్బీకేలు, పీఏసీఎస్‌ల ద్వారా ఎరువులను రైతు ముంగిట్లోనే అందుబాటులో ఉంచడం, రైతుభరోసా ద్వారా పెట్టుబడి సాయానిన్ని అందించడం ద్వారా అప్పుల పాలు కాకుండా రైతులకు అండగా నిలవడం, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన అన్ని రకాల పంటలకు మార్కెట్‌లో ధరలు లేని సమయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని కొనుగోలు చేయడం ఇలా అనేక అంశాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని రైతులు గుర్తు చేసుకుంటున్నారు.

తాజాగా ఉల్లి, మినుము, చీనీ, అరటి తదితర పంటలకు మార్కెట్‌లో రేటు లేని పరిస్థితుల్లో రైతులను పట్టించుకోకుండా వదిలేసిన కూటమి సర్కార్ నిర్వాకాన్ని రైతులు పోల్చి చూస్తున్నారు. వైఎస్సార్‌సీపీతో కలిసి తమ ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వానికి చూపించేందుకు అన్నదాత పోరులో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొనేందుకు సిద్దమైంది.

**రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ.. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్**

అన్నదాత పోరు కార్యక్రమంతో.. రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధిలేని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీత

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై గళమెత్తడం

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనం నుంచి విక్రయం ద్వారా అడుగడుగునా అండగా నిలబడ్డ జగన్ ప్రభుత్వం

గత 15 నెలల పాలనలోనే రైతు వ్యతిరేక ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న కూటమి.

యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం దాకా రైతులు పడిగాపులు పడ్డా ఉత్త చేతులే

రైతులకు పార్టీ ముద్ర వేస్తూ.. యూరియా కొరత లేదని చెబుతున్న చంద్రబాబు

యూరియా కోసం క్యూ లైన్లలో నిలబడిన రైతులను హేళన చేస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

గత వైఎస్సార్సీపీ హయాంలో ఎక్కడా ఆర్బీకే సెంటర్ల ముందు క్యూలైన్లు కనిపించిన ఫొటో ఒక్కటైనా చూపించగలరా?

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేని స్థితిలో చంద్రబాబు

## ‘అసుర.. అసుర.. భూబకాసుర’..

# 400కోట్ల విలువైన ఆలయ భూములపై కన్నేసిన చంద్రబాబు

**తాడేపల్లి:** ముఖ్యమంత్రి చంద్రబాబు భూబకాసురుడుగా మారాడని, ఆఖరికి ఆలయ భూములను సైతం వదలకుండా అయిన వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామికి చెందిన రూ.400 కోట్ల విలువైన ఆలయ భూములను ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్‌క్లబ్‌ల ముసుగులో కావాల్సిన వారికి దారాదత్తం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూసమాజం సహించదని హెచ్చరించారు. ఆలయ భూములను కాజేసేందుకు రాత్రికి రాత్రే చదును చేసే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం దారుణమని అన్నారు. చంద్రబాబు అండతో, ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న ఈ దురాగతాన్ని న్యాయపోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే... హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, విలువైన ఆలయ భూములను పద్ధతి ప్రకారం తమ వారికి దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తోంది. మచిలీపట్నంలోని గొడుగుపేట వేంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన 40 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, గోల్ఫ్ క్లబ్‌లకు ఎలా కేటాయిస్తారు? గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో శిధిలావస్థకు చేరిన ఈ ఈ ఆలయ అభివృద్ధికి రూ.1.80 లక్షలు కేటాయించి వైయస్ జగన్ జీర్ణోద్ధరణ చేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం విలువైన ఆ ఆలయ భూములు కబ్జా చేసేందుకు కలెక్టర్‌ని అడ్డం పెట్టుకుని పావులు కదుపుతోంది. రైతులు వ్యవసాయం చేసుకునేందుకు కౌలుకిచ్చిన ఈ భూముల్లో టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో రాత్రికిరాత్రే కంకర, మట్టి, ఇసుక తరలించి లెవలింగ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఈ భూకేటాయింపులను హిందూ ధర్మపరిరక్షణ సంఘాలు చూస్తూ ఊరుకోవు. ఒక్క గజం భూమి కూడా కబ్జా కానివ్వం. ఈ భూముల వ్యవహారంపై అవసరమైతే న్యాయస్థానాల్లోనే వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది.



**సనాతన ధర్మ పరిరక్షకులు దీనిపై స్పందించాలి:**

మచిలీపట్నంలో గొడుగుపేట వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిని దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగా 35 ఎకరాలు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పేరిట, మరో 5 ఎకరాలను గోల్ఫ్ క్లబ్ ఏర్పాటు పేరిట భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కేటాయించాలని సూచిస్తూ స్వయంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాయడం అనుమానాస్పదంగా కనిపిస్తోంది. సీఎం చంద్రబాబు అండతో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో కలెక్టరే ఈ భూపందేరం వ్యవహారాన్ని దగ్గరుండి నడిపిస్తున్నారు. కూటమి నాయకులు ఆలయ భూములను కాజేస్తున్నారని మేం చేసే ఆరోపణలు కాదు.. టీడీపీ అనుకూల పత్రిక ఆంధ్రజ్యోతిలో కూడా ‘అయ్యో సామీ’ పేరిట కథనం ప్రచురించింది. విజయవాడ ఉత్సవ్ పేరుతో ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోసం దేవాదాయ శాఖ భూములిచ్చేయడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రచారం చేసుకునే బీజేపీ నాయకులు, ఆలయ భూములను అప్పనంగా కట్టబెట్టేస్తుంటే చోద్యం చూడటం ఆశ్చర్యకరమైన విషయం. దీనికి బీజేపీ అధ్యక్షుడు మాధవ్, ఎంపీ పురంధీశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సమాధానం చెప్పాలి. రిక్రియేషన్ ముసుగులో పేకాట ఆడుకోవడం కోసం భూములు కట్టబెట్టేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? ఎన్నికల్లో ఓట్ల కోసమే దేవుడి పేరు వాడుకుంటారా?

**ఆలయ అభివృద్ధికి రూ.1.80 కోట్లు కేటాయించిన వైఎస్ జగన్:**

కలెక్టర్ లేఖ రాసిందే తడవుగా రాత్రికి రాత్రే ఈ ఆలయ భూములను చదును చేసేశారు. ఇప్పటికే ఆ భూములను వేలం ద్వారా పలువురు రైతులు కౌలుకు పొందారు. బొర్రా రవికి ఏడెకరాలు, అబ్బూరి శ్రీనివాసరావు, అనుముల రామారావుకి, ఈపూరు నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తులకు వ్యవసాయం చేసుకోవడానికి మే 15న కౌలుకు అనుమతులు ఇచ్చారు. వారి కౌలు గడువు ముగియక ముందే ఆఘమేఘాల మీద ఈ భూములను స్వాధీనం చేసుకుని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గోల్ఫ్‌కోర్టులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. 2017 లోనే ఈ ఆలయ భూములు కాజేయాలని టీడీపీ నాయకులు స్కెచ్ వేసుకున్నారు. అందులో భాగంగానే శ్రీ వేకంటేశ్వరస్వామి ఆలయాన్ని విజయవాడ దుర్గగుడికి అడాప్ట్ చేశారు. ఈ నేపథ్యంలో 2019లో టీడీపీ ఓడిపోవడంతో ఈ దోపిడీకి బ్రేకులు పడ్డాయి. ఆ తర్వాత నాటి మంత్రి పేర్ని నాని ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయం పరిధి నుంచి తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి ఈ భూములను తీసుకొచ్చారు. పాడుపడిపోయి, దూపదీప నైవేద్యాలకే కరువైన ఈ గుడికి నాటి సీఎం వైయస్ జగన్ రూ.1.80 కోట్లు కేటాయించి చినజీయర్ స్వామితో అభివృద్ధి పనులు ప్రారంభింపజేశారు. ఒకపక్క మేం హిందూ ధర్మాన్ని పరిరక్షించేలా ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుంటే, కూటమి నాయకులు మాత్రం ఆలయాల పేరిట ఉన్న విలువైన భూములపై కన్నేసి దోచుకునే పనిలో పడ్డారు.

అమరావతిలో వేల ఎకరాలు ఉన్నాయి కదా ఏమయ్యా సనాతనీ మాట్లాడు..

**ఆలయ భూముల పరిరక్షణకు న్యాయపోరాటం:**

ఏదైనా భూకేటాయింపులు నిబంధనల ప్రకారం జరగాల్సిందే. ఇష్టారాజ్యంగా కేటాయింపులు చేస్తామంటే వైఎస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదు. బీజేపీ, వీహెచ్‌పీ మాతో కలిసొచ్చినా రాకోపోయినా పర్లేదు.. భూకేటాయింపులు ఆగేదాకా పోరాడతాం. జరగని తప్పులు జరిగినట్టుగా చూపించడానికి దీక్షలు చేసిన పవన్ కళ్యాణ్, తాను భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వంలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే చూస్తూ కూర్చోవడంపై అనుమానాలు కలుగుతున్నాయి. దీనిపై వైయస్సార్సీపీ తరఫున న్యాయపరంగా పోరాడతాం. భూమిని చదును చేయడానికి ఇసుక, కంకర, మట్టి తరలించిన వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఒక్క గజం స్థలం అన్యాక్రాంతమైనా ఊరుకునేది లేదు. పనులను అడ్డుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులను ఎంపీ కేసినేని చిన్ని మనషులు బెదిరిస్తున్నారు. పోలీసులు దీనిపై తక్షణం కలగజేసుకుని చదును చేసే పనులు ఇక్కడితే ఆపేయించాలి.

## చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం.. ఇకపై రోజూ తిరుపతి-షిర్డీ రైలు సర్వీసు

**అమరావతి:** తిరుపతి-షిర్డీ మధ్య రోజూ రైలు నడపాలని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఇప్పటి వరకు తాత్కాలికంగా నడిచే సర్వీసును రెగ్యులర్ చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. తిరుపతి-షిర్డీ మధ్య 07637/07638 నంబర్ రైలును ఇకపై రోజూ నడపనున్నట్లు వెల్లడించింది. ఈ రైలు.. రేణిగుంట, ధర్మవరం, రాయచూర్, షోలాపూర్, దౌండ్ మీదుగా రాకపోకలు సాగించనుంది. తిరుపతి-షిర్డీ మధ్య రైలు నడపాలని ఇటీవల సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. తాజాగా ఆయన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించింది.

## రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడండి

-మొదటిపేజీ తరువాయి

అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని సీఎం అన్నారు. క్షేత్ర స్థాయికి వెళ్లి ఎరువులపై రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర రూ.1,200కు తగ్గకుండా చూడాలని స్పష్టం చేశారు. ఒకవేళ తగ్గితే.. మిగిలిన డబ్బును ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై చంద్రబాబు ఆరా తీశారు. ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

## రూ.553 కోట్లతో విశాఖకు నూతన ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

రూ.45.64 కోట్లు, జీవిఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్ %-% లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం %-% నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్ల జనాభా వద్ధి అవసరాలను దష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం కావు, పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

## నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు : వైఎస్ షర్మిల



**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ ఒక కొత్త విషయాన్ని బయటపెట్టారు. అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు.

ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం (2025 సెప్టెంబర్ 8)న కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది. షర్మిల తన ప్రకటనలో, ‘అవసరమైనప్పుడు నా కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడు’ అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్య రాజారెడ్డి రాజకీయ ఆరంగ్రేటానికి సంబంధించి ఫుల్ క్లారిటీ ఇచ్చింది. వైఎస్ రాజారెడ్డి.. షర్మిల, ఆమె భర్త అనిల్ కుమార్ పెద్ద కుమారుడు. 1996లో పుట్టిన రాజారెడ్డి హైదరాబాద్‌లోని ఓక్‌రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. రాజారెడ్డి గతంలో తన తల్లి షర్మిల రాజకీయ ప్రచారాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా తెలంగాణలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యక్రమాలలో రాజారెడ్డి చురుగ్గా పాల్గొన్నారు. ఈ నేపథ్యం ఆయన రాజకీయ ఆసక్తిని కూడా సూచిస్తుంది. అంతేకాదు, షర్మిల ఆమె తనయుడ్ని రాజకీయంగా సిద్ధం చేస్తున్నారని కూడా తెలుస్తోంది. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం వైఎస్ వారసత్వాన్ని మరో తరానికి విస్తరించేలా చేస్తోంది.

## యూరియా పంపిణీలో రసాభాస





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** మండలంలో సోమవారం నిర్వహించిన యూరియా పంపిణీ రసాభాసగా మారింది. పలుచోట్ల రైతులు క్యూలైన్లలో లేకుండా తొక్కిసలాట జరిగింది, అరకొర యూరియా పంపి ణీ చేయడంతో ఈ పరిస్థితి నెలకొని ఉందని రైతులు ఆరోపించారు. మండల వ్యాప్తంగా ఉన్న 12 రైతు భరోసా కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో 150 బస్తాలు మాత్రమే రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేశారు. అయితే ప్రతి రైతు భరోసా కేంద్రంలో అంతకుమించి రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకొని క్యూలైన్లో వేచి ఉన్నారు. ఎక్కడ తమకు రాకుండా పోతుందోనని రైతులు అక్కడక్కడ తోపులాటలు జరిగాయి దుర్గ సముద్రం లద్దిగాం రైతు భరోసా కేంద్రాల వద్ద తీవ్రస్థాయిలో తొక్కిసలాట జరిగింది. పుంగనూరు రూరల్ సీఐరాం భూపాల్, తహసిల్దార్ పార్వతి, ఏవో మోహన్ కుమార్, తదితరులు కేంద్రాల వద్దకు చేరుకొని పరిస్థితిని సద్దుమణిగించారు.

# యూరియ పంపిణీ కార్యక్రమం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** వెదురుకుప్పం రైతు భరోసా కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.వి.యం.థామస్ ఆదేశాల మేరకు సోమవారం రోజు మండల తాసిల్దార్ బాబు, మండల వ్యవసాయ అధికారి వనిత, వెదురుకుప్పం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి పంపిణీ చేశారు. రైతులకు అందుబాటులో యూరియా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కావ్య, ఏఎంసి డైరెక్టర్ లక్ష్మిరెడ్డి ,సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, మెండివెంగనపల్లి ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి, గొడుగుచింత టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్, రైతులు దేవరాజుల శెట్టి, పండురేడ్డి, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం అమలు

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పర్యావరణాన్ని రక్షించేలక్ష్యంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆగస్టు 15, 2025 నుండి నిషేధించింది. ఈ నిషేధంలో ప్లాస్టిక్ కప్పులు, బాటిళ్లు, ప్లేట్లు వంటి వస్తువులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 5, 2026 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. అందులో భాగంగా కుప్పం పట్టణ ములో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ప్లాస్టిక్ బాటిళ్లు, కప్పులు, ప్లేట్లు, స్పూన్లు, స్ట్రాలు, క్యారీ బ్యాగులు వంటివి వాడకమును నిషేదించడమైనది. కావున కుప్పం పట్టణ ములో ప్రజలు, వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ప్లాస్టిక్ బాటిళ్లు, నిషేదించరు, కావున పట్టణాభివృద్ధికి సహకరిం చవలసినదిగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కోరారు.

## కుప్పం డివిజన్ పరిధిలో ఎటువంటి ర్యాలీలకు అనుమతులు లేవు

## డి.ఎస్.పి పార్థసారథి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** కుప్పం నియోజకవర్గానికి సంబంధించి రైతులందరికీ వివిధ రైతు సేవా కేంద్రాల వద్ద యూరియా పంపిణీ జరుగుతున్నది. ప్రతి రైతుకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, మండల వ్యవసాయ అధికారుల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాం. ప్రతి ఒక్కరు కూడా తమకు అవసరమైన యూరియాను ఆయా పంపిణీ కేంద్రాల వద్ద నుండి తీసుకొని వెళ్తున్నారు. కావున, యూరియా కొరత ఉందని అనవసరంగా రైతులను ఆందో ళనకు గురిచేయవద్దు. అలాగే ఇటువంటి వదంతులను ఎవరూ ప్రచారం చేయరాదని తెలియజేస్తున్నాం. అలాగే, రేపు ఉదయం వైఎస్ఆర్సీపీ పార్టీకి చెందిన నాయకులు, కుప్పం ఆర్డీవో కార్యాలయం వద్ద యూరియా కొరత కారణంగా రైతులకు సమస్య ఉన్నదని పేర్కొంటూ ర్యాలీ నిర్వహించేందుకు అనుమతి కోరుతూ, కుప్పం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కుప్పం డి.ఎస్.పి అయిన నావద్దకు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అయితే, మంగళ వారం ఎటువంటి ర్యాలీలకు పోలీసుల అనుమతి ఇవ్వలేదని తెలియజేస్తున్నాం. కేవలం 5 మంది వరకు పార్టీ నాయకులతో కలిసి ఆర్డీవో కుప్పం వద్దకు వెళ్లి, ఈ విషయంపై రిప్ర జెంటేషన్ ఇవ్వవచ్చు. అంతే తప్ప, ఇతర ర్యాలీలకు ఎటువంటి అనుమతి జారీ చేయబడ లేదని తెలియజేశారు.

# పండగ షాపింగ్‌కు రెడీ అవుతున్నారా?



మన దేశంలో పండగల సీజన్ మొదలైపోయింది. మరో 15 రోజుల్లో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత దీపావళి మొదలు కొని సంక్రాంతి వరకు ఏదో ఒక పండగ వస్తూనే ఉంటుంది. ముఖ్యంగా దసరా, దీపావళి పెద్ద పండగలు. యావత్ భారతావని ఈ రెండు పండగలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. పండగ అంటే కొత్త బట్టలు ఉండాల్సిందే. ఇక పూజా సామగ్రి, గృహోపకరణాలు, బంగారం, వెండి ఆభరణాలు కొంటుంటారు. మరి ఈ లాంగ్ పండగ సీజన్‌లో షాపింగ్ చేసేందుకు మీరు సిద్ధమవుతున్నారా? పండగలు, ప్రత్యేక సందర్భాలు ఎప్పుడు వస్తున్నాయి, ఎప్పుడు ఏది కొనాలి, ఎక్కడ ఎలా కొనాలి, ఎంత బడ్జెట్లో కొనుగోలు చేయాలి? అనే వివరాలతో ఒక లిస్ట్ రాసి పెట్టుకోవాలి. దుస్తుల బడ్జెట్‌తో పాటు పండగకు అయ్యే ఖర్చును ఆ లిస్టులో చేర్చాలి. అందులోనే మీ రాబడి ఎంత, ఖర్చు ఎంత అవుతుందని రాసుకోవాలి. రెండింటి లెక్క చూసుకుని ఖర్చు చేయాలి. కొనుగోలు చేయాలనుకుంటున్న వాటిలో అతి ముఖ్యమైనవి ఏవి, ముఖ్యమైనవి ఏవి, అంతగా ప్రాధాన్యం లేనివి అవి లేకున్నా పని జరుగుతుందనే వాటిని విభజించుకుని ఓ లిస్ట్ తయారు చేసుకోవాలి. దీంతో వృథా ఖర్చు తగ్గించుకోవచ్చు. కొనుగోలు చేసే ముందు ఆన్‌లైన్ వెబ్‌సైట్లలో ఉన్న ధరలను చెక్ చేయాలి. ఆ తర్వాత దుకాణాల్లో ధరలను పోల్చి చూసుకోవాలి. ఎక్కడ తక్కువ ఉంటే అక్కడ తీసుకుంటే సరిపోతుంది. అయితే, నాణ్యత విషయంలో రాజీ పడకూడదు. ఇంట్లో తరుచుగా ఉపయోగపడే వస్తువులు కొనుగోలు చేయాలనుకుంటే మాత్రం ఒక్కోటి కాకుండా బల్క్‌లో తీసుకోవడం మంచిది. ఒకేసారి ఎక్కువ కొంటే ఆఫర్లు ఉంటాయి. తక్కువ ధరకే లభిస్తాయి. పండగల సమయంలో డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులపై బ్యాంకులు రివార్డులు, క్యాష్ బ్యాక్స్ ఇస్తాయి. ఆన్‌లైన్‌లో ఏ కార్డుల ద్వారా ఏ ఆఫర్ వస్తుందో చెక్ చేసుకోవాలి. అవసరానికి తగినంత డబ్బు చేతిలో లేకపోతే తర్వాత కట్టచ్చులే అని క్రెడిట్ కార్డును ఇష్టమచ్చినట్లు వాడేయకూడదు. ఇచ్చిన సమయంలోపు తిరిగి చెల్లించలేకపోతే వడ్డీ ఎక్కువ కట్టాల్సి వస్తుంది. క్రెడిట్ స్కోరు దెబ్బతింటుంది. అప్పుల ఊబిలో కూరుకుపోవచ్చు. పండగల సీజన్‌లో ఆఫర్లు అంటూ సైబర్ నేరగాళ్లు సైతం వల వేస్తుంటారు. మొబైల్ ఫోన్‌కు, ఇ-మెయిల్స్‌కు ఆఫర్లు ఇస్తున్నామని లింకులు పంపిస్తుంటారు. అలాంటి వాటికి దూరంగా ఉండడం మంచిది. ఆఫర్ వస్తుంది కదా అని లింకులు తెరిస్తే మీ ఫోన్ హ్యాక్ అవుతుంది. మీ బ్యాంక్ ఖాతాల్లో ఉండే డబ్బు మొత్తం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అయితే, పండగ షాపింగ్ ఎంత జాగ్రత్తగా చేస్తారో అంతకన్నా ఎక్కువగా ఆఫర్ల విషయంలో జాగ్రత్త పడాలి. తక్కువ ధరకే ఇస్తున్నారని ఆశపడితే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంటుంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు డి.ఎస్పీ టి.సాయినాథ్





**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:** అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్. రాజ శేఖరరాజు, చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రజల నుండి 37 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీని, డి.ఎస్పీ ని కలిసి తమ సమస్యల ను వినిపించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 37 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు. ఫిర్యాదులకు స్పందిస్తూ, బాధి తుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఫిర్యాదులన్నిం టిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.

# ఆసియా కప్-2025: పూర్తి షెడ్యూల్, అన్ని జట్లు, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు




ఖండాంతర క్రికెట్ టోర్నమెంట్ ఆసియా కప్ ఈసారి పొట్టి ఫార్మాట్లో జరిగే ఈ ఈవెంట్లో ఎనిమిది జట్లు భాగంగా ఉన్నాయి. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో టీమిండియా (2023 వన్డే ఫార్మాట్ విజేత) బరిలోకి దిగుతుండగా.. శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్, ఒమన్, యూఏఈ, హాంకాంగ్ కూడా పాల్గొంటున్నాయి. ఈ టోర్నీ ఆతిథ్య హక్కులు భారత్‌వే అయినా.. పాక్ కూడా ఈ ఈవెంట్లో భాగమైనందున తటస్థ వేదికైన యూఏఈలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మరి.. ఆసియా కప్-2025 టోర్నీ పూర్తి షెడ్యూల్, అన్ని జట్లు, మ్యాచ్ ఆరంభ సమయం, ప్రత్యక్ష ప్రసారం తదితర వివరాలు తెలుసుకుందామా!!

**గ్రూపులు- రెండు**

గ్రూప్-'ఏ'- భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్

గ్రూప్-'బి'- శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్, హాంకాంగ్

**పూర్తి షెడ్యూల్, మ్యాచ్ ఆరంభ సమయం**

సెప్టెంబరు 9: అఫ్గనిస్తాన్ వర్సెస్ హాంగ్‌కాంగ్- అబుదాబి- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 10: ఇండియా వర్సెస్ యూఏఈ- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 11: బంగ్లాదేశ్ వర్సెస్ హాంగ్‌కాంగ్- అబుదాబి- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 12: పాకిస్తాన్ వర్సెస్ ఒమన్- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 13: బంగ్లాదేశ్ వర్సెస్ శ్రీలంక- అబుదాబి- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 14: ఇండియా వర్సెస్ పాకిస్తాన్- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 15: యూఏఈ వర్సెస్ ఒమన్- అబుదాబి- సాయంత్రం 5.30 నిమిషాలకు

సెప్టెంబరు 15:శ్రీలంక వర్సెస్ హాంగ్‌కాంగ్- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 17: పాకిస్తాన్ వర్సెస్ యూఏఈ- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 18: శ్రీలంక వర్సెస్ అఫ్గనిస్తాన్- అబుదాబి- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 19: ఇండియా వర్సెస్ ఒమన్- అబుదాబి- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 20: గ్రూప్- బి టాపర్ వర్సెస్ రెండో స్థానంలో ఉన్న జట్టు (%దీ1 ఎం దీ%2)- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 21: గ్రూప్-ఎ టాపర్ వర్సెస్ రెండో స్థానంలో ఉన్న జట్టు (%ూ1 ఎం౹ూ%2)- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 23: %ూ2 ఎం దీ%1- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 24: %ూ1 ఎం దీ%2- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 25: %ూ2 ఎం దీ%2- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 26: %ూ1 ఎం దీ%1- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు

సెప్టెంబరు 28: ఫైనల్- దుబాయ్- రాత్రి ఎనిమిది గంటలకు.

**జట్లు ఇవే టీమిండియా**

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకూ సింగ్. రిజర్వు ప్లేయర్లు: ప్రసిద్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్.

పాకిస్తాన్

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్-కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీమ్ జూనియర్, సాహిబ్‌జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహిన్ అఫ్రిది, సూఫియాన్ మొకిమ్

**యూఏఈ**

ముహమ్మద్ వసీం (కెప్టెన్), అలిశాన్ షరాఫూ, ఆర్యాంశ్ శర్మ (వికెట్ కీపర్), ఆసిఫ్ ఖాన్, ధ్రువ్ పరాశర్, ఈథన్ డిసౌజా, హైదర్ అలీ, హర్షిత్ కౌశిక్, జునైద్ సిద్దిఖీ, మతీఉల్లా ఖాన్, ముహమ్మద్ ఫారూక్, ముహమ్మద్ జవాదుల్లా, ముహమ్మద్ జోహైబ్, రాహుల్ చోప్రా (వికెట్ కీపర్), రోహిద్ ఖాన్, సిమ్రన్‌జీత్ సింగ్, సాఘిర్ ఖాన్.

**ఒమన్**

జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, వినాయక్ శుక్లా, సూఫియాన్ యూసుఫ్, ఆశిష్ ఒడెదెరా, అమీర్ కలీమ్, మహ్మద్ నదీమ్, సూఫియాన్ మెహమూద్, ఆర్యన్ బిష్త్, కరణ్ సోనావాలే, జిక్రియా ఇస్లాం, హస్నైన్ అలీ షా, ఫైసల్ షా, మహమ్మద్ ఇమ్రాన్, షకీల్ అహ్మద్, సమయ్ శ్రీవాస్తవ.

**శ్రీలంక**

చరిత్ అసలంక (కెప్టెన్), కుశాల్ మెండిస్ (వికెట్‌కీపర్), పాతుమ్ నిస్సాంక, కుశాల్ పెరీరా, కమిల్ మిషార, దసున్ షనక, కమిందు మెండిస్, వనిందు హసరంగ, నువానీదు ఫెర్నాండో, దునిత్ వెల్లాలగే, చమిక కరుణరత్నే, మహీశ్ తీక్షణ, మతీశ పతిరణ, నువాన్ తుషార, దుష్మంత చమీరా, బినుర ఫెర్నాండో.

**బంగ్లాదేశ్**

లిట్టన్ కుమార్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హొస్సేన్ ఇమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదోయ్, జాకర్ అలీ అనిక్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షాక్ మహేదీ హసన్, రిషద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తాంజిమ్ హసన్ సకీబ్, టస్కిన్ అహ్మద్, షరీఫుల్ ఇస్లాం, సైఫ్ ఉద్దీన్

స్టాండ్‌బై ప్లేయర్లు: సౌమ్య సర్కార్, మెహిదీ హసన్ మిరాజ్, తన్వీర్ ఇస్లాం, హసన్ మహమూద్.

**అఫ్గనిస్తాన్**

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్విష్ రసూలీ, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రహమాన్, అల్లాహ్ గజన్ఫార్. నూర్ అహ్మద్, ఫారిక్ అహ్మద్ మాలిక్, నవీన్-ఉల్-హక్, ఫజల్హక్ ఫరూకీ రిజర్వ్ ఆటగాళ్లు: వఫివుల్లా తారఖాల్, నంగ్యాల్ ఖరోటే, అబ్దుల్లా అహ్మద్‌జాయ్

**హాంకాంగ్**

యాసిమ్ ముర్తాజా (కెప్టెన్), బాబర్ హయత్, ఆదిల్ మెహమూద్, జీషన్ అలీ (వికెట్ కీపర్), ఎహ్సాన్ ఖాన్, అనాస్ ఖాన్, షాహిద్ వాసిఫ్ (వికెట్ కీపర్), కల్హన్ చల్లు, హరూన్ అర్షద్, నిజకత్ ఖాన్, ఆయుశ్ శుక్లా, అలీ హసన్, నస్రుల్లా రానా, ఐజాజ్ ఖాన్, ఎండీ ఘుజన్‌ఫర్, మార్టిన్ కోయెట్జీ, అతీక్ ఇక్బాల్, మహ్మద్ వాహిద్, అన్షుమన్ రథ్, కించిత్ షా.

**ప్రత్యక్ష ప్రసారం ఎక్కడంటే..**

ఆసియా కప్-2025 టీ20 మ్యాచ్‌లను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ (టీవీ)లో వీక్షించవచ్చు. డిజిటల్ యూజర్ల కోసం సోనీలివ్ వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

**ప్రైజ్ మనీ ఎంతంతంటే?**

ఆసియాకప్-2022(టీ20 ఫార్మాట్) ఛాంపియన్స్‌గా నిలిచిన శ్రీలంకకు దాదాపు 200,000 డాలర్ల( సుమారు రూ. 1.6 కోట్లు) ప్రైజ్‌మనీ లభించింది. ఈ ఏడాది ఆసియా విజేతగా నిలిచే జట్టుకు 300,000 డాలర్లు (దాదాపు రూ. 2.6 కోట్లు) నగదు బహుమతి ఏసీసీ అందజేయనున్నట్లు సమాచారం. గత ఎడిషన్‌తో పోలిస్తే ఇది 50 శాతం అధికం. రన్నరప్‌గా నిలిచే జట్టు 150,000 డాలర్లు (సుమారు రూ. 1.3 కోట్లు) ప్రైజ్‌మనీ సొంతం చేసుకోనుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు వరుసగా రూ. 80, 60 లక్షలు దక్కించుకోనున్నాయి.

# స్పోర్ట్స్

## చిత్తూరు సబ్-డివిజన్ నందు 30 పోలీస్ యాక్ట్ అమలు

## డి.ఎస్పీ టి.సాయినాథ్.

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 08:**



చిత్తూరు సబ్ డివిజన్‌లో శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ అదే శాలు మేరకు చిత్తూరు పోలీసు సబ్-డివిజన్ పరిధిలో ఈరోజు నుండి ఈ నెల 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ కు సంబందపడిన నిషే ధాజ్ఞలు అమలులో ఉంటాయని చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ టి.సాయినాథ్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు మరియు రాస్తా రోకోలు నిర్వహించకూడదన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న 14 పోలీస్ స్టేషన్‌లు అనగా చిత్తూరు 1వ పట్టణ పోలీసు స్టేషను, చిత్తూరు 2వ పట్టణ పోలీసు స్టేషను, చిత్తూరు తాలుకా, జి.డి.నెల్లూరు, ఎన్.ఆర్‌పేట, పెనుమూరు, యాదమరి, గుడిపాల, తవణంపల్లి, కాణిపాకం, పూతలపట్టు, ఐరాల, కల్లూరు మరియు రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. పై తెలిపిన సభలు, సమావేశాలకు ఎటువంటి అనుమతి ఇవ్వబడదు. 30 పోలీసు యాక్ట్ అమలును ఉల్లగించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోబడును. ప్రజల యొక్క శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కావున అందరూ సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక
Associate Editor: Tirumalasetty Koteswara Rao Volume: 1 Issue: 1

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143